## అమరావతి అంశంపై మాజీ ఎమ్మెల్యే కాటసాని విమర్శలు



**బనగానపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :** పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు డి.వి. శేషి రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ, అసెంబ్లీలో అమరావతి తీర్మానాన్ని ఎన్నిసార్లు తీసుకువస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఎన్ని సార్లు మోసం చేస్తారని విమర్శించారు. అమరావతికి వైఎస్సార్సీపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్‌లో భూములు కోల్పోయిన రైతులకు ముందుగా ప్లాట్లు చూపించాలని, అమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు అమరావతిలో తాత్కాలిక నిర్మాణాలు మాత్రమే ఉన్నాయని, శాశ్వత భవన నిర్మాణాలు చేపట్టలేదని అన్నారు. అమరావతి రాజధాని ప్రజల కోసం కాకుండా టీడీపీ నాయకుల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగపడుతోందని ఆరోపించారు. రాజధాని కోసం ప్రభుత్వ భూమి 30 వేల ఎకరాలు సరిపోతుందని, కానీ రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ అభివృద్ధి పేరుతో రాష్ట్రానికి నష్టం జరిగిందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదన్నదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

కర్నూలు | నంద్యాల
వార్త
1 ఏప్రిల్ 2026 బుధవారం పేజీలు 4

## అభివృద్ధి-సంక్షేమం.. రెండు కళ్లుగా..పాలన

- క్లిష్ట పరిస్థితుల్లోనూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం
- 2026-27 బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమంలో మంత్రి నిమ్మల
- కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి








**కర్నూలు, మార్చి 31, ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లే విధంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందని జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 2026-27 బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మార్చి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్న విధానాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోందన్నారు.

2026-27 బడ్జెట్‌లో పెన్షన్లకు రూ.33,485 కోట్లు, దీపం2 పథకానికి రూ.2,601 కోట్లు, స్త్రీ శక్తి పథకానికి రూ.1,420 కోట్లు, తల్లికి వందనం పథకానికి రూ.9,668 కోట్లు,..

• వివరాలు 2లో

## ఒక్కటైన చేనేతలు..
## ఆప్కో విలీనానికి.. నో..!

- సర్వసభ్య సమావేశంలో ముక్తకంఠంతో వ్యతిరేక స్వరం
- సొసైటీ ముందు అన్ని పార్టీల ఆందోళనలు
- ఉద్రిక్త పరిస్థితులు.. పలువురు నాయకుల అరెస్టు





**ఎమ్మిగనూరు టౌన్,మార్చి 31, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి విక్రయ కేంద్రాన్ని ఆప్కోలో విలీనం చేయాలనే ప్రతిపాదనపై చేనేతలు ఒక్కటై గట్టిగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు ముక్తకంఠంతో విలీనానికి "నో" అంటూ తమ గళాన్ని వినిపించారు. సమావేశంలో పలువురు చేనేత కార్మికులు మాట్లాడుతూ..

• వివరాలు 2లో




## బేతంచెర్ల నియోజకవర్గ..
## కేంద్రం హుళ్లక్కేనా..!

- మరోమారు ఫుట్‌బాల్‌లా ఏ కోర్టులో పడుతుందో.. మూడుసార్లు నియోజకవర్గాలు మారిన బేతంచెర్ల.
- ప్రపంచ వ్యాప్తంగా పేరున్నా రాజకీయ ప్రాధాన్యత మాత్రం హుళ్లక్కేనా..
- నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించేలా చూడాలంటూ ఉపందుకున్న చర్చలు.

**బేతంచెర్ల, మార్చి 31, ప్రభాతవార్తః** ప్రపంచ వ్యాప్తంగా నాపరాయి రంగురాళ్ళకు పేరొందిన ప్రాంతంగా బేతంచెర్ల ప్రాధాన్యత సంతరించుకున్నప్పటికి రాజకీయంగా నియోజకవర్గాల ప్రాధాన్యత కల్పించడంలో పలుమార్లు పునర్విభజనలో ఫుట్‌బాల్ ఆట ఆడుకున్నట్లు ఒక నియోజకవర్గం నుండి మరో నియోజకవర్గానికి బదలాయించడం ఇప్పటికే మూడు సార్లు జరిగింది. ఈ నేపథ్యంలో 2029 నాటికి దేశంలో పార్లమెంటు స్థానాలతో పాటు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలు పునర్విభజన జరుగుతుందని సాక్షాత్తు ప్రధాన మంత్రే పార్లమెంటులో ప్రకటించడంలో బేతంచెర్ల అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించడం హుల్లక్కైనా మరోమారు ఫుట్‌బాల్‌లా ఏ కోర్టులో పడుతుందోనని దీనిపై మండల ప్రజలందరు ఏకతాటిపైకి వచ్చి నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించుకునేలా నడం బిగించాలని పలు రకాల చర్చలు ఊపందుకున్నాయి. దేశంలో 543 పార్లమెంటు స్థానాలను, 816 పార్లమెంటు స్థానాలుగా 4,125 అసెంబ్లీ స్థానాలను 6185 స్థానాలుగా పునర్విభజన చేయాలని ప్రతిరాష్ట్రానికి ఉన్నవాటిని అదనంగా 50 శాతం తెచ్చుకునేలా అవకాశం కల్పించడం జరుగుతుందని ప్రధాని ప్రకటించారు. ఈనేధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలకు గాను 263 అసె ంబ్లీ స్థానాలు 25 పార్లమెంటు స్థానాలకు గాను 38 స్థానాలుగాను పుర్విభజన జరుగుతుందని ఇప్పటికే పలురకాల కథనాలు విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలకు గాను మరో 7 స్థానాలు పెంచి 21 అసెంబ్లీస్థానాలు ఏర ్పడవచ్చుని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తు బేతంచెర్ల కంటే అన్నివిధాల వెనకున్న కొన్ని మండల కేంద్రాలను నియోజకవర్గ కేంద్రాలుగా ప్రకటించే అవకాశం ఉందని కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రాబడిలో బేతంచెర్ల మండలం మండల కేంద్రాలతో పోల్చుకుంటే అధికంగా రాబడి వస్తుంది. అలాగే ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా జాతీయ రహదారుల అనుసంధానం, రైల్వే కనెక్టివిటితో పాటు దాదాపు అన్నిప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో ఉన్నాయి. 114 చదరపు మైళ్ల విస్తీర్ణంలో వున్న బేతంచెర్ల మండలం ఒక నగర పంచాయితీ 18 గ్రామ పంచాయితీల్లో సిమెంట్ నగర్ మేజర్ గ్రామపంచాయితీగా ఉంది. ఇందులో దాదాపు లక్షా 20వేల మంది జనాభా కలిగి ఉంది. అలాగే 1951లో మద్రాస్ రెసిడెన్సి ద్వారా నియోజక వర్గాల విభజన జరిగినప్పుడు డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో బేతంచెర్ల భాగమయింది. 1971 పునర్విభజన చట్టం ప్రకారం 1976లో పాణ్యం నియోజకవర్గంలో భాగమైంది. ఆ తరువాత రాష్ట్ర విభజన చోటుచేసుకోవడం దేశవ్యాప్తంగా 2008లో నియోజకవర్గాల పునర్విభజన జరగడంతో మళ్లీ బేతంచెర్ల మండలాని ్న డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి బదలాయించడం జరిగింది. దీంతో రాజకీయ నాయకుల ప్రాతినిధ్యం....

• వివరాలు 2లో

## ప్రజలకు స్వచ్ఛమైన నీటిని.. అందిస్తాం



**ప్యాపిలి మార్చి 31ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని కొలువల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి పైప్ లైన్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి వనరులను ప్రతి ఇంటికి చేరవేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పైప్ లైన్ల ద్వారా గ్రామంలోని ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్ర రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## తుడిచెర్ల కాల్వకు.. నీటి విడుదల



**పాములపాడు, మార్చి 31, ప్రభాతవార్తః** పాములపాడు మండల పరిధిలోని శాంతినిలయం దగ్గర ఉన్న కెసికెనాల్ లాకెన్స్ నుండి తుడిచెర్ల కాల్వలకు కెసికెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నందికొట్కూరు ఎమ్యెలే ్య గిత్తా జయసూర్య సహకారంతో తుడిచెర్ల కాల్వకు నీటిని విడుదలచేశారు. మిట్టకందాల తుడిచెర్ల నుంచి కరిమద్దెల వరకు ఈ కెనాల్ కింద మొక్కజొన్న,మిరప పంటలు చివరి దశలో ఉన్నాయని రైతులు నష్టపోకుండా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు నీటిని వృధా చేయకుండా సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. కార్య క్రమంలో కెసి కెనాల్ డీసీ అధ్యక్షులు తిమ్మారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి డబ్ల్యుఏ శంకర్, సొసైటి చైర్మన్ గోవిందు, కెసికెనాల్ అధికారులు జి నాగేశ్వరుడు పాల్గొన్నారు.

## గందరగోళంగా.. ప్రశ్నాపత్రం..!

: పదో తరగతి ఫిజికల్ సైన్స్ పరీక్ష పేపర్ పై సర్వత్రా చర్చ
: విద్యార్థుల స్థాయిని మరిచి రూపొందించారని విమర్శలు
: అర్థం కాని ప్రశ్నలకు గ్రేస్ మార్కులు ఇవ్వాలని అభ్యర్థనలు



**కర్నూలు మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి :** పదో తరగతి ఫిజికల్ సైన్స్ పరీక్ష ప్రశ్నాపత్రం గందరగోళంగా రూపొందించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల స్థాయిని మించి పరీక్ష పేపర్ను తయారు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదలైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈనెల 25న నిర్వహించిన ఫిజికల్ సైన్స్ పరీక్ష పత్రం అత్యంత కఠిన తరంగా, గందరగోళంగా రూపొందించడంతో విద్యార్థులు తికమకకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయా స్కూళ్లలో చదువుతూ తరగతి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులు సైతం పరీక్ష సరిగా రాయలేని దుస్థితిని ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఉపాధ్యాయులు పరీక్ష అనంతరం చర్చించుకోవడం కనిపించింది. ఇన్విజిలేటర్లు, సబ్జెక్టు ఉపాధ్యాయులు సైతం ఆ ప్రశ్నావళిని చూసి విస్తు పోయారు. విద్యార్థుల స్థాయిని, సామర్థ్యాన్ని మించి ప్రశ్నలు రూపొందించారంటూ చర్చించుకోవడం గమనార్హం. అసంబద్ధ ప్రశ్నలతో ఇబ్బందులు అసంబద్ధమైన ప్రశ్నలు ఇచ్చి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం స్పష్టం చేసింది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా జరిగిన ఫిజికల్ సైన్స్ ప్రశ్నాపత్రంపై వివరణాత్మక సమాచారం అందించింది. ప్రశ్నావళి లోని సమస్యను గుర్తించామని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్టు తెలియజేసింది. నిపుణులు, ఉపాధ్యాయులతో చర్చించడంతో ప్రశ్నలు నేరుగా ఇవ్వలేదని, దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురైనట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. అభ్యంతరకర ప్రశ్నల పై విశ్లేషణ ఫిజికల్ సైన్స్ పరీక్ష లో కొన్ని ప్రశ్నలు అర్థం కాని రీతిలో ఇవ్వడంపై..

• వివరాలు 2లో

## జిల్లాలో పరిశ్రమలకు.. ఊతం..!

- రూ.97 లక్షల రాయితీలకు ఆమోదం
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధిః** ఉత్పాన సేవా రంగాల్లో 12 యూనిట్లకు ఆర్థికప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహ కమిటీ (డిఐఈపీసీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర ్యంలో నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్ మహబూబ్ బాషా, డిఆర్‌డిఏపీడీ శ్రీధర్‌రెడ్డి, డిప్యూటి చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డిఎం రవీంద్రకుమార్, జిల్లా ఉద్యానశాఖాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటి వరకు మొత్తం 868 ధరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్‌విధానం ద్వారా 846 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 22 ధరఖాస్తులకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీలు పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీలు, సెల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 12 పరిశ్రమల యూనిట్లకు మొత్తం రూ.97.08 లక్షల రాయితీలను కమిటీ అమోదించినట్లు తెలిపారు. నెడ్‌క్యాప్‌తో సమన్వయం చేసుకుంటూ ప్రతిప్రాజెక్టులో ఎదురవుతునన సమస్యలను నిరంతర పర్యవేక్షించాలని అదేశించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఈ ఆర్థిక సంవత ్సరానికి 260 మందికి శిక్షన ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప ్పటి వరకు కేవలం 90 మందికి మాత్రమే శిక్షణ పూర్తి అయినట్లు వెల్లడైందని లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఎంవిశ్వకర్మ పథకం అమలుపై కూడ సమీక్ష నిర్వహించారు. శిక్షణ కే ంద్రాల పనితీరు, లబ్దిదారులకు అందించాల్సి టూల్ కిట్లు రుణాల మంజూరు తదితర అంశాలపై వివరాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో మొత్తం ఎంఎస్‌ఎంఈల సంఖ్యమండలాల వారిగా ఎంఎస్‌ఎంఈలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వివరాలు, అన్‌లైన్ రిపోర్టులుమరియు పెండింగ్ స్థితిగతులపై పూర్తి సమాచారం వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## శుద్ధజలాన్ని అందించడమే.. ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**రుద్రవరం, మార్చి 31, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలకు శుద్ధ జలాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని యల్లావత్తుల శ్రీరంగాపురం గ్రామాల్లో సీసీ రోడ్లు, మినరల్ వాటర్ ప్లాంట్ అభివృద్ధి పనులు ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సర్పంచ్‌లు మండల పరిషత్ నిధులతో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామన్నారు. మండలంలో మొదటి ఫేస్ కింద రూ.2.68 లక్షల అభివృద్ధి పనులు చేశామని రెండవ ఫేస్ కింద రూ.2.30 లక్షలతో కాల్వలు, రోడ్ల పనులు చేసి గర్వంగా ప్రజలకు చూపిస్తున్నారు. ఈకార్యక్రమలో యల్లావత్తుల సర్పంచ్ చంద్రమోహన్, శ్రీరంగాపురం సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ స్టాప్ సెంటర్ లో..
## బాధిత బాలిక

: ఫోక్సో కేసు నమోదు

**కర్నూలు, మార్చి 31, ప్రభాత వార్త :** లైంగిక దాడికి గురై 9వ తరగతి చదువుతున్న14 ఏళ్ల బాలిక గర్భం దాల్చి స్థానిక జి జి హెచ్ లో ప్రసవించి న సంగతి తెలిసినదే. ఈ బాలికకు కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ భరోసా ఇచ్చినట్లు జిల్లా ఐసిడిఎస్ విభాగం మంగళవారం ఒక ప్రకటనలో వివరించింది. ప్రస్తుతం బాలికను, కుటుంబ సభ్యులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ కౌన్సిలింగ్ ఇచ్చి వన్ స్టాప్ సెంటర్ లో తాత్కాలిక పునరావాసం కల్పించారు. వివరాలలోకి వెళితే... కర్నూలు సమీప గ్రామానికి చెందిన 9వ తరగతి చదివే ఓ బాలిక రోజు కర్నూల్ పట్టణానికి ఆటోలో వచ్చి చదువుకునేది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ నమ్మించి లైంగిక దాడికి పాల్పడినట్టు బాలిక, బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వారి వాంగ్మూలం మేరకు కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లో పోక్సో చట్టం కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగినది. ప్రస్తుతం ఆమెను బాలింత తల్లి కావడంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు కొంతకాలం ఫన్ స్టాప్ సెంటర్లో రక్షణ కల్పిస్తూ వైద్యుల పర్యవేక్షణలో ఆమె ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం జరుగుతున్నది.

# అభివృద్ధి-సంక్షేమం.. రెండు కళ్లుగా..పాలన

**(మొదటి పేజీ తరువాయి ) :** అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,300 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు, అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు లక్షల మందికి తక్కువ ధరలో భోజనం అందిస్తున్నట్లు వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతులకు ఆర్థిక సాయం వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేస్తున్నామని, పోలవరాన్ని 2027 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధి, పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని పేర్కొన్నారు.

కర్నూలు జిల్లాకు 52 శాఖలకు రూ.2,833.48 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. అదనంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు రూ.2,394.24 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. జిల్లా పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చెందుతోందని, వివిధ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు. కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. తుంగభద్ర డ్యామ్ గేట్ల మార్పిడి, శ్రీశైలం ప్లంజ్ పూల్ మరమ్మతులు, గోరుకల్లు రిజర్వాయర్ పనులు చేపట్టినట్లు చెప్పారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు గణనీయంగా నిధులు కేటాయించి పనులు వేగవంతం చేసినట్లు వివరించారు. ప్రతి గ్రామం, మండలం, మున్సిపాలిటీ స్థాయిలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని మంత్రి సూచించారు.

**మంత్రి టీజీ భరత గుప్తా మాట్లాడుతూ.. :** రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులు, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ అవుట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోటీ పడి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ను (మూలధన వ్యయం) పెంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని మంత్రి వివరించారు. గత 2021 నెలల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సంక్షేమం కూడా అమలు చేయడం జరిగిందన్నారు. కర్నూలు కార్పొరేషన్ లో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు రూ. 142 కోట్ల రూపాయల పనులు జరిగాయన్నారు. పత్తికొండ వద్ద టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు పనులు జరుగుతున్నాయన్నారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి మాట్లాడుతూ...** జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ జిల్లాలో 202627 లో 52 ప్రధాన ప్రభుత్వ శాఖలకు.. 2,833 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో గ్రామీణాభివృద్ధి, వైద్య విద్య, పాఠశాల విద్య, మౌలిక సదుపాయాలు, టాయిలెట్లు, క్లాస్ రూమ్‌లు మరియు ల్యాబ్స్ అభివృద్ధి, పంచాయతీ రాజ్, ప్రజా రవాణా కోసం ఎక్కువ కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా శాఖల వారీగా వ్యవసాయం 42 కోట్లు, హార్టికల్చర్ (ఉద్యానవనం) ..63 కోట్లు, పాఠశాల విద్య ..260 కోట్లు, వైద్య విద్య ..333 కోట్లు, ఫ్యామిలీ వెల్ఫేర్ ..174 కోట్లు, బలహీన వర్గాల గృహనిర్మాణం ..190 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులు ..120 కోట్లు, పంచాయతీ రాజ్ ..204 కోట్లు, గ్రామీణాభివృద్ధి ..349 కోట్లు, ప్రజా రవాణా ..187 కోట్లు. ఈ బడ్జెట్ ప్రధానంగా రోడ్లు, తాగునీరు, పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై దృష్టి సారించిందన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాబోయే కాలంలో భారీ పెట్టుబడులు రానున్నాయన్నారు. మొత్తం పెట్టుబడి సుమారు ..98,979 కోట్లు అన్నారు.. తద్వారా సుమారు 28,903 కొత్త ఉద్యోగాలు వస్తాయన్నారు. మొత్తం 38 ప్రాజెక్టులు రానున్నాయన్నారు.

**ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి మాట్లాడుతూ..:** ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 3,22,000 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం తెలిపిందన్నారు. మన జిల్లాకు 2,833 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా గ్రామీణాభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే జిల్లా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో, గ్రామాల్లో రోడ్లు వేయడం, మంచినీటి సదుపాయం కల్పించడం, డ్రైనేజీల నిర్మాణం మరియు పారిశుధ్య కార్మికులకు సంబంధించిన కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. రెండవ ప్రాధాన్యత ఆసుపత్రులకు ఇచ్చాం అన్నారు. ఏరియా ఆసుపత్రుల నుండి గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న ఆసుపత్రుల వరకు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రాముఖ్యతనిస్తున్నామన్నారు.

**పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు...** పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాం బాబు మాట్లాడుతూ, 2017 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జొన్నగిరి గ్రామంలో 68 చెరువులకు నీరు నింపే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అందులో 67 చెరువులునింపగా, జొన్నగిరి ప్రాంతానికి సంబంధించిన ఒక చెరువు మాత్రమే ఇంకా పూర్తిగా లేదని, ఆ చెరువును కూడా నింపేలా చర్యలుతీసుకోవాలని కోరారు..నారా చంద్రబాబునాయుడు విజనరీ నాయకుడిగా రాష్ట్రానికి సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.

**ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి.. :** ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి.జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు విజయవంతంగా అమలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దీని ద్వారా రాయలసీమలో దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్య కొంతవరకు పరిష్కారం దిశగా అడుగులు పడినట్లు పేర్కొన్నారు. అలాగే ఎల్ఎల్‌సీ మోడర్నైజేషన్ పనులు చేపడితే మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో త్రాగునీటి సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని సూచించారు. ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేస్తే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాల్లో సాగునీటి కొరత పూర్తిగా తొలగిపోతుందని తెలిపారు.

**కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి.. :** కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ సంక్షేమం మరియు అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి గల నాయకుడు ముఖ్యమంత్రి అని అభినందించారు. కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధి పరంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొంటూ, తాగునీటి అవసరాల కోసం రూ. 64 లక్షలు, రామచంద్రపురం గ్రామానికి రూ. 4 లక్షలు, దేవమడ ప్రాంతానికి రూ. 1.25 కోట్లు, అంబేద్కర్ నగర్ అభివృద్ధికి రూ. 2.19 కోట్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే సుమారు 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు త్వరలోనే పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## చేనేతల విజయం



**ఎమ్మిగనూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** చేనేతలకు అన్నం పెట్టె చేనేత వివర్స్ కో ఆపరేటివ్ సొసైట్ ని ఆప్కో లో విలీనం చేస్తాం అనడం తప్పు,అని మాచాని సోమునాథ్ అన్నారు.. మాచాని సోమునాథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతు చేనేతలను కు అన్నం పెట్టాను అని, బెధరించి, చేనేతలను కించపరచి మాట్లాడడం సరైనా పద్ధతి కాదని,గతములో నుంచి మీ నాన్న,నీవు చేనేతల ఓట్లు తో గెలిచి ఈ రోజు ఇలా మాట్లాడడం సరైనది కాదు, అలాగే మీరు మీ నాన్న ఇంతవరకు కౌన్సిలర్ కూడా కాలేదు అని అనడం ఓటమి, గెలుపు సహజమే కానీ మీ నాన్న 2009,2012, ఓడిపోయారు మర్చిపోయారా అని ఆయన గుర్తు చేశారు.మీరు ఒక హోదా లో ఉంది ఇలా మాట్లాడడం సరైనా పద్ధతి కాదని వెంటనే ఈ మాట కు క్షమాపణ చెప్పాలి, లేదంటే అధిష్టానం దృష్టికి తీసుకోవేళ్తానని మాచాని సోమునాథ్ తేవ్రంగా అన్నారు.

## ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు లక్ష్యం



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 31, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణములోని ప్రతి ఇంటికీ సురక్షితమైన మరియు నాణ్యమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎన్. గంగిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ ఇంజనీర్లు, నీటి సరఫరా విభాగం సిబ్బందితో మంగళవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగునీటి సరఫరాలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.66 మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ప్రతి వార్డులో తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు హ్యాండ్‌హెల్డ్ పరికరాలతో ప్రతిరోజూ క్లోరిన్ స్థాయిని పరీక్షించాలని ఆదేశించారు. వినియోగదారుల వద్ద కనీసం 0.2 ౹౹ క్లోరిన్ స్థాయి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఇంజనీర్లు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లు, టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, వివరాలను ఎపిసీఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. నీటి కలుషితాన్ని నివారించేందుకు ప్రతి వారం బ్యాక్టీరియోలాజికల్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా నీరు కలుషితమైందని తేలితే 3 గంటల్లోపు మొబైల్ వాటర్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా పరీక్షలు చేపట్టాలని ఆదేశించారు. పైపులైన్ లీకేజీలు, డ్రెయిన్లతో క్రాస్ కనెక్షన్లు, అనధికార మోటార్ పంపుల వినియోగాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీర్లు, ఏఈలు,వాటర్ వర్కర్లు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున మద్దమ్మకుంట..



**మద్దికెర, మార్చి 31,ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని మద్దమ్మ కుంటలోకి హంద్రీనీవా మరియు నల్లరేగడి పొలాల నుంచి బ్రిడ్జి లోపల నుంచి మద్దమ్మ కుంటకు ప్రవేశిస్తాయి. ఈ బ్రిడ్జిపైన ఆర్అండ్‌బి రోడ్డు కలిగి ఉన్నది. భారీ వాహనాలు దీనిపై ప్రయాణించడం వల్ల బ్రిడ్జి పైన ఉన్న కాంపౌండ్‌వాల్ పూర్తిగా లేకుండాపోయింది. రాత్రి సమయంలో ప్రయాణించే వాహనదారులు కుంటలోకి పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బ్రిడ్జికి మరమ్మతులు చేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లకు నిరసనగా ఏప్రిల్ 1న బ్లాక్ డే




**ఆదోనిలీగల్, మార్చి 31, ప్రభాతవార్త;** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ 36 కోట్ల మంది కార్మికవర్గం ఫిబ్రవరి 12న సమ్మె చేసినప్పటికీ లేబర్ కోడ్స్ ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని సీఐటీయూ కార్యదర్శి తిప్పన్న, ఏఐటీయూసీ కన్వీనర్ భీమేష్, నాయకులు కల్లుబావి రాజు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకప్ప, నాయకులు నరసన్న అన్నారు. స్థానిక మున్సిపల్ మైదానంలో పి.ఎస్.గోపాల్ అధ్యక్షతన వారు మంగళవారం సమావేశమై మాట్లాడారు. లేబర్ కోడ్స్ అమలుకు నిరసనగా బ్లాక్ డే నిర్వహించాలని, అఖిలపక్ష కార్మిక సంఘాలు ఢిల్లీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాయన్నారు. అందులో భాగంగా కార్మిక సంఘాల సమావేశం జరిగిందన్నారు. ఏప్రిల్ 1వ తేదీన ఆదోని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చామన్నారు. కార్మికులు, పనిచేసే ప్రాంతాల్లో బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలపాలని, ఉద్యోగ సంఘాలు భోజన విరామ సమయంలో నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. నిరసనగా దేశవ్యాప్త కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుంచి లేబర్ కోడ్స్ అమలు చేస్తుందని, దీనికి నిరసనగా జరిగే బ్లాక్ డేని జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు.

## చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



**ఆదోనిలీగల్, మార్చి 31, ప్రభాతవార్త;** ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, వారికి వచ్చిన సమస్యలు పరిష్కరించుకునేందుకు న్యాయ సేవాధికార సంస్థలతో ఉపకరిస్తుందని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. మంగళవారం కౌతాళం మండలం కామవరం గ్రామంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు న్యాయపరంగా వచ్చే సమస్యలు, ప్రామిసరీ నోటు కేసులు, భూ సమస్యలు, భరణం కేసులు, సీనియర్ సిటిజన్ల సమస్యలు తదితర సమస్యలపై అవగాహన కల్పించారు. సమస్యలు వస్తే ఎవరిని సంప్రదించాలి, సమస్య పరిష్కారానికి ఎలాంటి మార్గాలు ఉన్నాయనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుమంగళ, లోక్ అదాలత్ సిబ్బంది రమాదేవి పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ సమావేశం..

– మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి రూ.6.60 కోట్లు సాధించిన టీడీపీ ఇన్‌చార్జి



**మంత్రాలయం, మార్చి 31, ప్రభాతవార్త;** జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎ.సిరి, జేసీ సమక్షంలో జిల్లా స్థాయి బడ్జెట్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు గుడిసెకృష్ణమ్మ, జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రా లయం నియోజకవర్గ టీడీపీఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, వారి తనయులు యువనాయకుడు ఎన్.రాకేష్‌రెడ్డి హాజరయ్యారు.మంత్రాలయం టీడీపీఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను ప్రస్తా విస్తూ సంవత్సరాలుగా నిలిచిపోయిన ప్రాజెక్టులు,పెండింగ్ సమస్యలు,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడికి పాయింట్ టూ పాయింట్‌గా సూచ నలు అందించారు. మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. మంత్రలాయంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.5 కోట్లు, మంత్రాలయంలో మైనార్టీ సాధికార కేంద్రానికి రూ.80 లక్షలు, కోసిగి వాల్మీకి భవన్ నిర్మాణానికి రూ.80 లక్షలు కేటా యిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి తెలిపారు. ఈ నిధుల కేటాయింపుపై సీఎం చంద్రబాబునాయుడుకి టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## కొలిమిగుండ్లలో మండల సర్వసభ్య సమావేశం



**కొలిమిగుండ్ల, మార్చి 31, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సర్పంచ్‌ల సమావేశంలో ముఖ్యఅతిథిగా కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసమావేశంలో ఏప్రిల్ 2న సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తున్న సందర్భంగా అన్నిగ్రామాల సర్పంచులకు జడ్పీ చైర్మన్ శాలువ కప్పి మెమెంటోతో అందజేశారు. అనంతరం సమావేశాన్ని మండల అధ్యక్షులు నాగవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో వేసవి కాలం సందర్భంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా తెలియజేశారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులపై చర్చించారు. వేసవలో ఏగ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 2 వరకు సర్పంచ్‌ల పదవికాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఎంపీడీవో దస్తగిరి బాబు సూచించారు. మండల పరిషత్ అధికారులు, మండలంలోని అన్నిగ్రామాల సర్పంచ్‌లు, గ్రామాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గడివేములలో భారీగా ట్రాఫిక్ జామ్..

– ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కున్న అంబులెన్స్ – ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన గడివేముల పోలీసులు



**గడివేముల, మార్చి 31, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో మూల పెద్దమ్మ జాతర వారాల్లో భాగంగా మంగళవారం నాడు అధిక సంఖ్యలో భక్తులు రావడంతో వాహనాల రాకపోకల్లో తీవ్ర ఇబ్బంది తలెత్తింది. దీనికి తోడు వరిగడ్డి ట్రాక్టర్లు, భారీ వాహనాల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దాదాపుగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ సమయంలో అటుగా 108 వాహనం రావడంతో ఆ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడంతో వెంటనే పోలీసులు వాహనాలను ట్రాఫిక్ క్లియర్ చేసి అంబులెన్స్‌కు దారి లైన్ క్లియర్ చేశారు. ఏదేమైనప్పటికీ భారీ వాహనాలు, వరిగడ్డి ట్రాక్టర్లు మంగళశారం గ్రామంలోకి ప్రవేశించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ తలెత్తడంతో ఒకవైపు ఎండ వేడిమితో మరోవైపు ట్రాఫిక్ జాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరుతాయో గడివేములకు ఎప్పుడు మంచి రోజులు వస్తాయోనని వాహనదారులు వాపోయారు. నిత్యం గడివేములలో ట్రాఫిక్ జామ్ కావడం సర్వసాధారణమైపోయింది. బైపాస్‌తో ఈ సమస్య తీరుతుందని గ్రామ ప్రజలు నమ్ముతున్నప్పటికీ ఈ బైపాస్ సమస్య కలగానే ఉందని, ఎప్పుడు ఈ సమస్య తీరుతుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఒక్కటైన చేనేతలు.. ఆప్కో విలీనానికి.. నో..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విలీనంతో సొసైటీ స్వతంత్రత కోల్పోయి తమ జీవనాధారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఎమ్మిగనూరు చేనేతలకు ఉన్న ప్రత్యేక గుర్తింపు తగ్గిపోతుందని పేర్కొంటూ, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే సమయంలో చేనేత సొసైటీ కార్యాలయం ముందు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సమన్వయకర్త బుట్టా రేణుక, నియోజకవర్గ కన్వీనర్ రాజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఖాసీం వలి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మాచాని సోమనాథ్, సిపిఐ నాయకుడు రంగన్నతో పాటు యువజన, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.విలీనానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చేనేతల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరగడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని నియంత్రించారు.ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో ఎమ్మిగనూరులో చేనేతల విలీన అంశం రాజకీయ రంగు దాల్చగా, చేనేతల అస్తిత్వాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

## బేతంచెర్ల నియోజకవర్గ.. కేంద్రం హుల్లక్కేనా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** స్థిరంగా ఉండకపోవడం కేవలం నాయకుల రాజకీయ పబ్బం గుడుపుకోవడానికి మాత్రమే మండలం ఉపయోగపడుతుండడం ఏ ఎన్నికలకు ఏ నాయకుడు వస్తాడోనన్న ఆందోళన ప్రజల్లో ప్రతి సాధారణ ఎన్నికల ముందు స్పష్టంగా కనిపిస్తోంది. ఈతరుణంలో నియోజకవర్గాల పునర్విభజన 50 శాతం అధికంగా జరుగుతుందన్న వార్తలు వెలువడడంతో పాటు ప్రధాన మంత్రి సైతం ప్రకటించడంతో మండల ప్రజల్లో బేతంచెర్లను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటిస్తారెమోనన్న చర్చలు ఊపందుకున్నాయి. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వార్తప్రసార సాధనాలు ఇతర రాజకీయ విశ్లేషకుల ద్వారా అందుతున్న సమాచారం మేరకు బేతంచెర్లను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించడం హుల్లకేనన్న సమాచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈనేపథ్యంలో మండల ప్రజలందరు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు పార్టీలకతీతంగా కదలివచ్చి నియోజకవర్గం ప్రకటించేవరకు ఉద్యమించాలని పలువురు కోరుతున్నారు.

## గందరగోళంగా.. ప్రశ్నాపత్రం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉపాధ్యాయుల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఏఏ పాఠ్యాంశాల్లో ప్రశ్నలు అసంబద్ధంగా ఇచ్చారని దానిపై స్పష్టతనిస్తూ ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ ఫోరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. ప్రధానంగా రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ అంటూ కొన్ని ప్రశ్నలు సబ్జెక్టుకు సంబంధం లేనివి ఇచ్చారు. అసలు ఈ ప్రశ్నలకు, సైన్స్ సబ్జెక్టుకు ఏమన్నా పొంతన ఉందా అని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఏదో ఒక హీరోని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రశ్నలు ఎలా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ దృష్టికి సమ స్య అర్థపర్థ లేని ప్రశ్నలు ఇవ్వడంపై ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లింది. ఈ విషయమై ఆయనను ప్రత్యేకం కలిసి సమస్యను వివరించింది. సబ్జెక్టుకు సంబంధం లేని ప్రశ్నలు ఇవ్వడంతో విద్యార్థులు వాటికి సమాధానాలు రాయలేకపోయారని, అందువల్ల ఆయా ప్రశ్నలకు గ్రేస్ మార్కులు కలపాలని విజ్ఞప్తి చేసింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## మహిళా సాధికారతకు "శిల్పా భరోసా"

– 217 మంది మహిళలకు రూ.35.51 లక్షల రుణాల పంపిణి



**నంద్యాల, మార్చి 31, ప్రభాతవార్తః ప్రతినిధిః** నంద్యాల మహిళా శక్తికి ఆర్థిక చేయూతనిస్తోంది శిల్పా మహిళా సహకార్ బ్యాంక్. పేదింటి మహిళలు స్వయం ఉపాధిలో రాణించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఈ బ్యాంక్ అడుగులు వేస్తోంది. తాజాగా ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా 217 మంది మహిళలకు రూ.35.51 లక్షల రుణాలను బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పంపిణి చేశారు. మహిళా స్వయం శక్తికి నంద్యాల శిల్పా మహిళా సహకార్ బ్యాంకు చిరునామాగా మారుతోంది. పేద మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా ఈబ్యాంకు గత 13 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఈసందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తు కేవలం మహిళల కోసమే ఈ బ్యాంకు నడుస్తోందని తెలిపారు. వేలాది మంది మహిళలు ఈరుణాలతో స్వయం ఉపాధి పొంది తమ కుటుంబాలకు అండగా నిలవడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నుండి రూ.5 వేలు నుండి రూ.25 వేల వరకు రుణపరిమితిని పెంచినట్లు ప్రకటించారు. అలాగే భవిష్యత్తులో లక్ష రూపాయల వరకు పెంచేందుకు కృషిచేస్తామని ఆమె హామి ఇచ్చారు. మహిళలు ఒక ప్రణాళికబద్ధంగా పొదుపుచేసుకోవాలని ఉన్న వనరులతో ప్రగతి సాధించాలన్నారు. పేదింటి మహిళలు తమ కాళ్ళమీద తాము నిలబడాలన్నదే మా ఆశయమని అందుకు అతి తక్కువ వడ్డీకే ఈ రుణాలు అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీలా, లక్ష్మీనారాయణతో పాటు పెద్దసంఖ్యలో మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు. రుణాలు అందుకున్న మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తు బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మే 26న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మవ్వ దేవర మహోత్సవం

– ఏర్పాట్లు చేస్తున్న ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజుస్వామి

**మద్దికెర, మార్చి 31, ప్రభాతవార్త;** గుంతకల్ జి.కొట్టాల గ్రామంలో వెలిసిన భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మవ్వ దేవర మహోత్సవాన్ని మే నెల 26వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజుస్వామి మంగళవారం తెలిపారు. ప్రతియేటా ఘనంగా దేవర మహోత్సవాన్ని చేపడతామన్నారు. కోరికలు నెరవేరిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఊరేగింపులో పాల్గొంటారన్నారు. వచ్చిన భక్తులకు మే 26న ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేవర మహోత్సవంలో పాల్గొనే భక్తులకు వసతి, తాగునీరు, అన్నదానం తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.



**– శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మవ్వకు ప్రత్యేక పూజలు :** శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మవ్వకు మంగళవారం వారపు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోరికలు నెరవేరిన వారు బోనాలలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ నిర్వామకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కోరికలు నెరవేరిన భక్తులు ఆలయం వద్ద అమ్మవారికి బోనాలతో ప్రసాదం సమర్పిస్తారని, ఒడిబియ్యంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు. భక్తుల ఆరాధ్య దైవంగా, పిలిస్తే పలికే తల్లిగా శ్రీ ముత్యాలమ్మవ్వ వెలుగొందుతున్నారని తెలిపారు.

## నీట్ కోచింగ్‌కు 9 మంది విద్యార్థులు ఎంపిక

– ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల



**రుద్రవరం, మార్చి 31, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జేడి తెహరా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జేఈఈ, నీట్ ఈఏపీ సెట్ కోచింగ్‌కు రుద్రవరం మోడల్ ఆదర్శ పాఠశాల నుంచి 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కోచింగ్‌కు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి 30 వరకు అన్‌లైన్ పరీక్ష నిర్వహించి తద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆదర్శ పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు నీట్ కోచింగ్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమన్నారు. పదవతరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి ఇంటరు మొదటి సంవత్సరం అడ్మిషన్లు అన్‌లైన్‌లో అప్లయి చేసుకోవాలన్నారు. ఈఅవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మా విద్యార్థులు నీట్‌కోచింగ్‌కు ఎంపికకావడానికి కృషిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## గ్రామా పంచాయతీ అభివృద్ధికి అందరరు సాహకరించాలి

– వేలంలో పాటలో పంచాయతీకి తగ్గిన ఆదాయం

**గోనెగండ్ల,మార్చి 31, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ అభివృద్ధి కి అందరు సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్ కోరారు. మంగళవారం గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయం నందు ఏడాదికి సంబంధించిన కమేలా, బండిమెట్ట, వారపు సంతమార్కెట్‌లకు వేళం పాటను డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలం పాటలో మూడింటిని బండిమెట్ట బడేసాబ్ దక్కించుకున్నారు. కమేళాను 98వేలు, బండిమెట్టను బడేసాబ్ రూ.1.21లక్షలు, వారంపు సంతమార్కెట్‌ను రూ.60000లకు దక్కించుకున్నారు. ఈ సందర్బంగా గత ఏడాది కంటే ఈ ఏడాది పంచాయతీకి వేలం పాటల ద్వార తగ్గింది. ఈసందర్బంగా డీప్యూటి ఎంపీడీవో అనంతశయన,కార్యదర్శి సతీష్ సర్పంచ్ హైమావతి మాట్లాడుతూ పంచాయతీకి ఆదాయం వస్తే గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు వీలు కుదురుతుందని అందుకు గాను ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీ ఆదాయం పెరిగేవిదంగా చూడాలని కోరారు. స్థలాల్లో అనుమతి లేకుండా దుకాణాలను ఏర్పాటు చేసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, మలాంగ్, సుభాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఐరన్‌బండలో సుంకులాపరమేశ్వరి, మారెమాంబ దేవర మహోత్సవం



**గోనెగండ్ల, మార్చి 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో బుధవారం సుంకులాపరమేశ్వరి, మారెమాంబ దేవర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున అమ్మ వారికి పోతు బలి సమర్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం 5గంటలకు నుంచి భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని తెలిపారు. ఈ దేవర మహోత్సవంకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు.మధ్యాహ్నం అన్నసంతర్పణ ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. దేవర కార్యక్రమం సందర్భంగా సుంకులాపరమేశ్వరి, మారెమాంబ దేవాలయాలను ప్రత్యేక రంగులతో అలంకరించి,విద్యుత్ దీపాలతో సుందరంగా ఏర్పాటు చేశారు. పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున దేవరకు భక్తులు హాజరవుతున్నాట్లు నిర్వాహకులు తెలిపారు.

## విద్యుత్ శాఖలో జేఎల్ఎం, ఏఈ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



**గోనెగండ్ల, మార్చి 31,ప్రభాతవార్త :** ఏపీ ప్రభుత్వం విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న జేఎల్ఎం,ఏఈ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏపీ ఐటీఐ,ఇంజనీరింగ్ అస్పిరెంట్ నిరుద్యోగులు సంఘం నాయకులు ఆరెకంటి ప్రభాకర్, దినకర్, ఎర్రన్న, ఆర్యన్‌చిన్న, నాగరాజు, దేవరామ్, సూరిబాబు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నోటిఫికేషన్ కోసం వేలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో చాల మంది నిరుద్యోగులకు వయస్సు పరిమితి దాటి పోవడంతో వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పోస్టులు భర్తీ చేయడం వల్ల నిరుద్యోగ సమస్య కొంత తీరుతుంది, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యుత్ సేవలు మెరుగు పడతాయి.శాఖలో పనిభారం తగ్గుతుందని వారు తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి నోటిపికేషన్‌ను విడుదల చేయాలని కోరారు.

## మట్కా బీటర్‌లు అరెస్ట్



**మంత్రాలయం, మార్చి 31, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన మట్కా బీటర్‌లను అరెస్టు చేసినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మజ్జిగ నరసింహులు, పోలి వీరేష్ అనే ఇద్దరు వ్యక్తులు మట్కా రాస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.18,500 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా మట్కా రాస్తూ ప్రస్తుతం పరారీలో ఉన్న నలుగురు వ్యక్తులను త్వరలోనే పట్టుకుని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఎవరైనా మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ వీరేష్, వీరాంజనేయులు, భాస్కర్ ఉన్నారు.

## టిడిఆర్ బాండ్ల జారీ వేగవంతం

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్




**కర్నూలు మున్సిపల్, మార్చి 31, ప్రభాతవార్తః** నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ (ఆర్డిపి-2)కు సంబంధించి టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక కెఎం హాస్పిటల్ వద్ద విస్తరణ కొలతలు పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు త్వరలో టిడిఆర్ బాండ్ల జారీ పూర్తిచేస్తామన్నారు. 180 ఆస్తులు ప్రభావితం అవ్వగా 50 బాధితుల వరకు సమ్మతి పత్రాలు సమర్పించారని మిగిలిన బాధితులు సైతం వెంటనే పత్రాలు సమర్పిస్తే టిడిఆర్ ప్రక్రియ పర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సిటి ప్లానర్ వై వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మధుగోపాల్, మాజీ కార్పొరేటర్ కురుబ పరమేష్, ఇంచార్జీ మహేబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాత కన్నీరు..

**- స్వామివారి గోమాత అమ్ముకున్న యాజమాన్యం - కాశీ విశ్వనాథ శివాలయ యాజమాన్యం నమ్మకద్రోహం.. - భక్తి ముసుగులో వ్యాపారం..!**



**అవుకు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** ఎక్కడ ఏవరైతే గోమాతను పూజిస్తారో సకల దేవుళ్ళు అనుగ్రహిస్తారని నానుడి మాట. అయితే అందుకు విరుద్ధంగా ఆలయ ప్రాంగణంలో నమ్మ కద్రోహం పడగవిప్పింది. వివరాల్లోకి వెళ్లితే అవుకు శ్రీకాశీ విశ్వనాథస్వామి దేవస్థానంలో కొందరు స్వార్థపరులు చేసిన పనికి మానవత్వమే తలదించు కుంటోంది. భక్తులు ఎంతో భక్తితో తమ కష్టాలు తీరాలని స్వామివారికి సమర్పించిన గోమాతలను కేవలం కాసులకు కక్కుర్తిపడి మాంసం విక్రేతలకు అమ్ముకున్న అమానుష ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. తన కన్నకూతురు ప్రాణాపాయం నుండి బయటపడాలని పూజారులను ఆశ్రయిస్తే వారు పట్టణంలోని శివాలయంకు ఒక ఆవులు



దానంగా ఇస్తే ఆ శివయ్య అనుగ్రహంతో బిడ్డ మళ్లీ చిరునవ్వుతో చిందిస్తుందని తెలుపడంతో ఆశ పడ్డాడు ఒక పేదతండ్రి. ఆనమ్మకంతోనే తన ఇంట్లో బిడ్డలా పెంచుకున్న ఆవును శ్రీకాశీ విశ్వనాథ స్వామి దేవస్థానానికి దానంగా ఇచ్చాడు. ఆవును గ్రామంలో ప్రతి ఇంటివారు పూజలు చేస్తారని దాని సేవతో తన బిడ్డ ఆయుష్షు పెరుగుతుందని ఆ తండ్రి నమ్మాడు. కేవలం డబ్బు కోసం కక్కుర్తిపడి ఆ పవిత్రమైన ఆవును మాంసం విక్రేతలకు అమ్ము కున్నారనే చేదు నిజం తెలుసుకున్న ఆ తండ్రి గెండె పగిలి విలపిస్తున్నాడు. అయ్యా నా బిడ్డ బ్రతకాలని దేవుడికి ఇస్తే మీరు చిల్లర కాసుల కోసం దాన్ని చంపేస్తారా? ఆ మూగజీవం ఏ పాపం చేసిందని కటికవాడి కత్తికిందకు పంపారు? అంటూ ఆయన రోధిస్తున్న తీరు అవుకు పట్టణప్రజల కళ్ళను తడిపి స్తోంది. ఆలయం గోడల మధ్య ధర్మం వర్ధిల్లాల్సిందిపోయి ఇలాంటిఅఘాయిత్యాలు జరగడం అన్యాయ మని బాధితుడు కన్నీటి పర్యంతం అయ్యాడు. భక్తిని అమ్ముకున్న ఆ పాపాత్ములను ప్రభుత్వం కఠి నంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని ఆ తండ్రి వేడుకుంటున్న తీరు ప్రతి ఒక్కరిని కలిచివేస్తోంది. గోమాత కన్నీరు ఈ వ్యవస్థను దహించివేస్తుందని భక్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉజ్జయినిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపి



**నందికొట్కూరు, మార్చి 31, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని క్షిప్రానది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడరు డాక్టర్. బైరెడ్డి శబరి ఆమె భర్త డాక్టర్. శివచరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాళేశ్వరునికి, మహాంకాళీ అమ్మవారికి శబరి దంపతులు విశేష పూజలు చేశారు. ఇక్కడ ప్రతి 12 ఏళ్ళకు కుంభమేళా (సింహాస్థ) జరుగుతుందని , ఉజ్జయిని చారిత్రాత్మకత కేంద్రం, మోక్షాదాయిని నగరమని పిలువబడుతుందని వారు తెలిపారు.

## ఏపీ మోడల్ స్కూల్లో జేఈఈ, నీట్, ఈఏపి సెట్ కోచింగ్

**జూపాడుబంగ్లా, మార్చి 31, ప్రభాతవార్త:** జోన్-4 పరిధిలోని ఏ.పి. మోడల్ స్కూల్స్‌కు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థినీల కోసం జూపాడుబంగ్లా మోడల్ స్కూల్ నందు జోనల్ స్థాయి జేఈఈ, నీట్, ఈఏపి సెట్ కోచింగ కార్యక్రమం నిర్వహిస్తారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈ కోచింగ్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని, ఈ కోచింగ్ కోసం ఆన్‌లైన్ స్కీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన విద్యార్థినీలకు మాత్రమే అవకాశం కల్పించబడుతుందని, మొత్తం 100 మంది బాలికలకు ఈ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో జెఈఈ కోసం 100 మంది విద్యార్థినీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన ఆధ్యాపకులు, నాణ్యమైన కోచింగ్ ఇస్తారని అలాగే స్టడి మెటీరియల్ రోజువారి పరీక్షలు మరియు వారంత పరీక్షలుంటాయని అలాగే ఈ కోచింగ్ రెసిడెన్సియల్ విధానంలో ఉంటుందని విద్యార్థినీలకు పోషకాహారంతో కూడిన అహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శఇక్షణ ద్వారా విద్యార్థినీలు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కావలసిన మార్గదర్శకత్వంవ్యూహాలు మరియు పాఠ్య సహాయం అందించడం, విద్యార్థినీల భవిషత్తు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ కోచింగ్ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నేడు వారపు సంత, ఆటో స్టాండ్ వేలాలు

**ఆస్పరి, మార్చి 31, ప్రబాతవార్త:** మేజర్ గ్రామ పంచాయితీ అయిన ఆస్పరిలో వారపుసంత, ఆటోస్టాండ్, ,ఇంతచెట్ల వేలాలను బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించడం జరుగుతుందని పంచాయితీ కార్యదర్శి విజయరాజు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఒక్కో వేలం కు రూ.10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. ఆస్పరి మేజర్‌పంచాయితీలో ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనేందుకు అనర్హులని కార్యదర్శి తెలిపారు.

## విలేకరిపై హత్యాయత్నం

**నందికొట్కూరు, మార్చి 31, ప్రభాతవార్త:** పట్టణంలోని కె.జి.రోడ్డుపై ఓ పత్రికలో పనిచేస్తున్న స్వామన్న అనే విలేకరిపై మంగళవారం మధ్యాహ్నం హత్యయత్నం జరిగింది. తీవ్రగాయాలకు గురైన అతనిని చికిత్సనిమిత్తం స్తానిక ప్రభుత్వవైద్యశాలలో చికిత్స అనంతరం అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్సుపత్రికి తరలించారు. సంఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## భక్తులకు మజ్జిగ పంపిణీ..



**గడివేముల, మార్చి 31, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీశ్రీ మూల పెద్దమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు దేశం నారాయణరెడ్డి, మూల పెద్దమ్మ దేవస్థాన చైర్మన్ దేశం రమణారెడ్డి, టీడీపీ నాయకులు దేశం కృష్ణారెడ్డి, పాణ్యం మార్కెట్‌యార్డు మెంబర్ రమణారెడ్డి, టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి ఆలయానికి వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవి కాలంలో ఆలయానికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడంతో భక్తులు దాతలను అభినందించారు. వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మృతి



**హాలహర్వి, మార్చి 31, ప్రభాతవార్త;** మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో మాజీ ఎంపీపీ జంబమ్మ మంగళవారం ఉదయం మృతిచెందారు. గత కొన్ని రోజులుగా జంబమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆమె తుదిశ్వాస విడిచారు. మాజీ ఎంపీపీ జంబమ్మ మృతి పట్ల చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, సాగునీటి సంఘం అధ్యక్షుడు పూజారి మల్లన్న, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు వీరేషప్ప, ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు యల్లప్ప సంతాపం తెలిపారు. జంబమ్మ ఎంపీపీగా ఉన్నప్పుడు మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. జంబమ్మ మృతి బాధాకరమని ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## స్వచ్ఛందపదవీ విరమణ చేసిన ఆర్ఐ రంగారెడ్డికి సన్మానం



**పగిడ్యాల, మార్చి 31, ప్రభాతవార్త :** పగిడ్యాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన రంగారెడ్డిని మంగళవారం తహశీల్దార్ శివరాముడు ఆధ్వర్యం లో దుశ్శాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. తహశీల్దార్ శివరాముడు, డిప్యూటీ తహశీల్దార్ మదు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో రంగారెడ్డి వీఏఓగా 1995లో బాధ్యతలు చేపట్టారన్నారు. పంచాయతీ కార్యదర్శిగా 2002 నుండి 2007వరకు పనిచేశారనీ, వీఆర్ఓగా 2007నుండి 2020 వరకు పనిచేశారన్నారు. 2020నుండి 2022వరకు జూనియర్ అసిస్టెంట్‌గా 2022నుండి ఆర్ఐగా 2026మార్చి 31వరకు పనిచేశారన్నారు. రెవెన్యూశాఖలో 31సంవత్సరాలు సేవలు అందించారనీ, అందరికి అందుబాటులో ఉంటూ ప్రజలకు అధికారుల మన్ననలు రంగారెడ్డి సూచగొన్నారన్నారు. 6సంవత్సరాలు సర్వీస్ ఉన్నా పదవీ విరమణ చేశారన్నారు. ఏదిఏమైనప్పటికి కుంటుబసభ్యులతో ఆయుఆరోగ్యాలతో సంతోషంగా జీవనయానం సాగించాలనీ తహశీల్దార్ శివరాముడు,డిప్యూటీ తహశీల్దార్ మధుఅన్నారు. సన్మానం చేసిన రెవెన్యూ సిబ్బందికి ఆర్ఐ రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్ విండో అధ్యక్షుడు బొగ్గుల దామోదరెడ్డి, ఎఎస్ఓ ఎల్లగౌడు, వీఆర్ఓలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం..



**కోసిగి, మార్చి 31, ప్రభాతవార్త :** కర్ణాటక ప్రాంతం నుండి అక్రమంగా కర్ణాటక మద్యంను సరఫరా చేస్తున్న ఉసేన్ అనే వ్యక్తిపై దాడి చేసి అతని యొద్ద నుండి కర్ణాటక అక్రమ మద్యం ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని మద్యం సరఫరాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎక్సైజ్, ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ భార్గవరెడ్డి మంగళవారం విలేకర్లకు తెలిపాడు. కోసిగి మండలపరిధిలోని అర్లబండ గ్రామానికి చెందిన ఉడెం ఉసేన్ అనే వ్యక్తి కర్ణాటక నుండి నంబరు లేని ద్విచక్రవాహనంపై 6బాక్సులు అనగా 576 టెట్రా ప్యాకెట్లతో వెళ్తుండగా కాపు కాసి అతనిపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి ఆదోని కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.. ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ కార్తీక, శిక్షణ సబ్ ఇన్స్‌పెక్టర్‌ధనుంజయ, హెడ్ కానిస్టేబుల్ కిశోర్, పోలీసు సిబ్బంది తిక్కయ్య, భరత్, రవికుమార్‌లు పాల్గొన్నారు..ఇక ఎక్కడైన ఈలాంటి అక్రమమద్యం సరఫరా అవు తున్నట్లు ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే 9440902580 అనే చరవాణికి ఫోన్ చేసి సమా చారం అందించాలనికోరారు. సమాచారం అందించిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

## నూతన సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయండి



**దేవనకొండ, మార్చి 31, ప్రభాతవార్త;** మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు మంగళవారం కర్నూలులోని విద్యుత్‌శాఖ ఎస్ఈని కలిసి విన్నవించారు. కప్పట్రాళ్ల ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను వివరించారు. ఇందుకు కావాల్సిన భూమిని కూడా ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రైతులు వివరించారు. స్పందించిన విద్యుత్ శాఖ ఎస్ఈ మాట్లాడుతూ త్వరలోనే మీకు నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చారు. గ్రామ రైతులు కప్పట్రాళ్ల మల్లికార్జున, సందుపాలెం లాలప్ప, చాకలి లక్ష్మన్న, ఎర్రకొలుట్ల, పెద్ద పాపన్న, తలారి చింపిరన్నచింతమాను లింగుడు, సత్తన్న, రంగస్వామి పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**దేవనకొండ, మార్చి 31, ప్రభాతవార్త;** కర్నూలు స్టేట్ గెస్ట్ హౌస్‌కు వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని మంగళవారం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు కలిశారు. పూల బొకే అందజేశారు. కర్నూలు జిల్లాలోనూ, దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రికి వివరించారు. సాగునీటి సమస్యలను, ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశ్యామలం చేయాలని విన్నవించారు. ఇందుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న పాత్రికేయుడు



**మంత్రాలయం, మార్చి 31, ప్రభాతవార్త;** పాత్రికేయుడు తన నిజాయితీ చాటుకున్నాడు. ఆయన చేసిన పనికి సమాజంలో ఇంకా నిజాయితీ బతికే ఉందని నిరూపించారు. తనకు దొరికిన నగదును నిజాయితీగా పోలీసులకు అప్పగించడంతో పాత్రికేయుడిని పలువురు అభినందించారు. వివరాల మేరకు... మంత్రాలయం సూర్య దినపత్రిక పాత్రికేయుడిగా పనిచేస్తున్న రామచిలుక నాగరాజు విధి నిర్వహణలో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన వెళ్తున్న సమయంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో నగదు పడి ఉండడం గమనించాడు. నగదును తీసుకున్న నాగరాజు మరో ఆలోచన లేకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నగదును పోలీసులకు అందజేశాడు. నగదు లెక్కించిన పోలీసులు రూ.54,100గా ఉన్నట్లు గుర్తించారు. నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు విచారణ చేసి నగదు పోగొట్టుకున్న వారిని గుర్తించి వారికి అందజేస్తామన్నారు. నిజాయితీగా నగదును పోలీసులకు అప్పగించిన నాగరాజును సీఐ రామాంజులు, ఎస్ఐలు మల్లికార్జున, విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది, ప్రజలు, శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులు, తోటి పాత్రికేయులు ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో హుండీ లెక్కింపు



**బనగానపల్లె, మార్చి 31 ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం ఉదయం 10.00 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 2026 ఫిబ్రవరి 10 నుండి మార్చి 30 వరకు సేకరించిన హుండీలను లెక్కించగా మొత్తం రూ. 20,35,355 ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు. అదనంగా, హుండీల ద్వారా 11 గ్రాముల బంగారు వస్తువులు మరియు 390 గ్రాముల వెండి వస్తువులు సమకూరాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ ఈఓ వై. బ్రహ్మానంద రెడ్డి, ఆలయ చైర్మన్ పి. రామసేతు నాగార్జున రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నందవరం గ్రామీణ బ్యాంక్ క్యాషియర్లు జి. రామలింగేశ్వరుడు, జి. హుస్సేన్ బాబు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయండి



**నంద్యాల, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాఓ అమలు జరుగుతున్న వివిద నైపుణ్యాబివృద్ధి (స్కిల్‌డెవలప్మెంటు) శిక్షణ కార్యక్రమాలకు సంబందించి ప్రభుత్వం నిర్దేశించిన లోగ్యలను గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారు లను అదేశించారు. మంగళవారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్పురెన్సు హాల్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటి సమవేషములో జిలాన నైనుణ్యాబివృద్ధి సంస్థ అదికారి శ్రీకాంత్‌రెడ్డి జిల్లా పరిశ్రమల మేనేజరు మహబూబ్ బాష డిఆర్డిఏ పిఇ శ్రీదరరెడ్డి డిప్యుటి చీఫ్ ఇస్పెక్టరు అఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి ఎల్‌డియం రవీంద్రకుమారు ఉద్యానవ శాఖ అదికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నవివిద నైపుణ్యాబివృద్ధి శిక్షణ కార్యక్రమాలనెఉ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మంత్రాలయం, మార్చి 31, ప్రభాతవార్త;** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన పింజరి షాషావలి సోమవారం ముగతి వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి మంగళవారం ఆర్థికసాయం చేశారు. ముందుగా మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ ఎంకోబ, రోగప్ప, రవిరెడ్డి చేతులమీదుగా రూ.25 వేలు నగదును అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులు బొజ్జప్ప, మేకల నారాయణ, వీరేష్, నరసయ్య, శ్రీనివాసులు, యోహాను పాల్గొన్నారు.

## నేడు శ్రీ శ్రీ శ్రీ సద్గురు నరసవదూత స్వామి ఆరాధన



**ఆదోని, మార్చి 31, ప్రభాతవార్త :** ఆదోని మండల పరిధిలోని కపటి నాగలాపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ సద్గురు నరసావదూత స్వామి వారి 38 వ ఆరాధన మహోత్సవాలు స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర చైత్రమాస బహుళ చతుర్దశి బుధవారం ఆరాధన జరుగును కావున తమేలేరు పాల్గొని తాత కృపకు పాత్ర కాగలరని మనవి బుధవారం హంపాయ పౌర్ణమి చతుర్దశి నాడు సాయంత్రం 6 గంటల నుండి గురు పుత్రులా ఉపన్యాసము రాత్రి 9:00 కు వినాయక పూజ గురుపూజ ఆరాధన కళశ పూజ ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిష్యులు బృందం తెలియజేశారు గురువారం ఉదయం 6 గంటలకు గురుపూజ తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం జరుగును నాగలపురం గ్రామ ప్రజలు చుట్టుపక్కల ఉన్న గ్రామ గ్రామాల్లో ఉన్న భక్తాదులు పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాము. నాగలాపురం గ్రామ శిష్యులుబృందం కీర్తిశేషులు నాగలాపురం పెద్ద మారన్న, పెద్ద కోతిలి లక్ష్మన్న, నాగలాపురం మండగిరి చౌడప్ప, ఆరెకల్ ఎం ఆంజనేయ, శిష్యులు నాగలాపురం కట్టమీద సుంకన్న, నాగలాపురం పెద్ద లింగారెడ్డి, నాగలాపురం మల్లికార్జున, ఆరెకల్ ఆదినారాయణ, పాల్గొన్నారు.

## మిషన్ మోడల్ మైండ్స్ కోచింగ్‌కు ఎంపికైన విద్యార్థులు



**బనగానపల్లె, మార్చి 31, ప్రభాతవార్త :** పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు "మిషన్ మోడల్ మైండ్స్" కోచింగ్ ప్రోగ్రాంకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్. రామలక్ష్మి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థుల కోసం 8 కేంద్రాల్లో జేఈఈ, నీట్, ఈఏపీ సెట్ వంటి పోటీ పరీక్షలకు సంబంధించిన కోచింగ్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి తాహెరా సుల్తానా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 1 నుండి 30 వరకు నిర్వహించబడుతుంది. ఈ కోచింగ్ ప్రోగ్రాంకు బైపీసీ విభాగం నుండి జస్వంత్, సలీమాబి, సుమిత్ర మరియు ఎంపీసీ విభాగం నుండి రాఘవి, శ్రావణి, హాజరబి, రాజేశ్వరి, పావని, పూజిత ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతూ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించబడుతుంది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహాయపడుతుందని ప్రిన్సిపల్ సి.హెచ్. రామలక్ష్మి పేర్కొన్నారు.

## కంబగిరి స్వామి కల్యాణోత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**బనగానపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :** అవుకు మండలంలోని ఎర్రమల కొండల్లో ఉన్న శ్రీలక్ష్మి కంబగిరి స్వామి కల్యాణోత్సవాల సందర్భంగా భక్తుల రాకపోకలను సులభతరం చేయడానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు. భక్తుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేస్తూ రెండు మార్గాల్లో ప్రత్యేక సర్వీసులు నడప నున్నట్లు చెప్పారు. అవుకు నుంచి కునుకుంట్ల మీదుగా ఒక మార్గంలో, బనగానపల్లె నుంచి రాచర్ల మీదుగా మరో మార్గంలో బస్సులు నడుస్తాయి. ఈ ప్రత్యేక సర్వీసులు ఏప్రిల్ 1 మరియు 2 తేదీల్లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అనంతపురం, తాడిపత్రి, డోన్ డిపోల నుంచి అదనపు బస్సులను కూడా వినియోగించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భక్తులు ఈ ప్రత్యేక సౌకర్యాలను వినియోగించుకుని సౌకర్యవంతంగా స్వామివారి కల్యాణోత్సవాల్లో పాల్గొనాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలి



**కర్నూలు అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త :** అమరావతిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన రాజధాని తీర్మానం రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ పాలనలో స్పష్టత, పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచే దిశగా ఒక సానుకూల అడుగు మాత్రమే అని డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ అన్నారు. ఒక ఉన్నత న్యాయవాదిగా, న్యాయపరంగా ఇది కేవలం సిఫారసు మాత్రమే, చట్టసవరణ అధికారం పార్లమెంట్‌దే మరియు భవిష్యత్తులో మార్పులకు అవకాశం ఉంటుంది అని అన్నారు. కాబట్టి దీర్ఘకాల స్థిరత్వం కోసం రాజధాని అంశాన్ని రాజ్యాంగంలో చేర్చడం సముచితం, ఎందుకంటే ఆర్టికల్ 368 ప్రకారం రాజ్యాంగ సవరణకు ఉన్న కఠిన ప్రమాణాలు దీన్ని దాదాపు శాశ్వతంగా నిలబెడతాయి అని అన్నారు. ఇదే సమయంలో రాజధాని వ్యవస్థపై అంశం సుప్రీమ్ కోర్టులో పెండింగ్‌లో ఉండటం గమనార్హం. మొత్తంగా, రాష్ట్ర రాజధాని తరచుగా మారే అంశం కాకపోవడంతో, ప్రస్తుత తీర్మానం ఒక ముందడుగు అయినప్పటికీ, నిజమైన స్థిరత్వం రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే సాధ్యమవుతుంది అని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలి అని, కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధానికి సానుకూలంగా ఉంది అని, కానీ రాయలసీమ ప్రాంత ప్రజలకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాట ప్రకారం హై కోర్టు బెంచ్ మరియు ఇతర సదుపాయాలు వెంటనే కల్పించాలని క్రాంతి నాయుడు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

## హాస్టల్ విద్యార్థులకు ఆహార భద్రతపై అవగాహన



**కర్నూలు అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త :** నగరంలోని కృష్ణానగర్ నందు గల బి.సి. బాలికల సంక్షేమ హాస్టల్ విద్యార్థినులకు ఆహార భద్రత మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై విశేష అవగాహన సదస్సు నిర్వహించారు. ఆహార భద్రతా అధికారులు మరియు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం విద్యార్థులు నిత్యం తీసుకునే ఆహారంలో శుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. అలాగే కలుషిత ఆహారం మరియు అపరిశుభ్ర నీటి వల్ల కలిగే అనారోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులతో అధికారులు నేరుగా మాట్లాడి, ఆహార నాణ్యతను గుర్తించే పద్ధతులపై వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రతా శాఖ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కె. కుర్మానాయకులు, మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ టి. రాజగోపాల్ మరియు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు టి.శారదమ్మ, వెంకట ప్రమీల పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, హాస్టల్ గదులు మరియు వంటశాలలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని వార్డెన్లకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## నేడు ముక్కెళ్లకు ఎమ్మెల్యే కేఈ రాక

**తుగ్గలి, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్కెళ్ళ గ్రామంలో నేడు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ పర్యటించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు తెలిపారు. గ్రామంలో 47 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్ల పంపిణి కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారులకు పంపిణి చేస్తారని కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులు నీట్ కోచింగ్‌కు ఎంపిక




**మద్దికెర, మార్చి 31, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని మోడలల్‌స్కూల్‌లో నీట్ కోచింగ్‌కు జోనల్ స్థాయిలో ఏడుగురు విద్యార్థినీలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగరాజు మంగళవారం తెలిపారు. ఉచితంగా మెటీరియల్, వసతితో పాటు కోచింగ్ చిత్తూరు జిల్లా శాంతిపురంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు మలబార్ గోల్డ్ డైమండ్స్ స్కాలర్షిప్‌లు



**కర్నూలు, హాస్పిటల్ మార్చి 31, ప్రభాతవార్త :** మలబార్ గోల్డ్ డైమండ్స్ సంస్థ 202627 ఆర్థిక సంవత్సరానికి రూ.200 కోట్ల సి ఎస్ ఆర్ కార్యక్రమాలను ప్రకటించింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన స్కాలర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2,800 మంది విద్యార్థులకు రూ.2.52 కోట్ల విద్యా సహాయం అందించింది. కర్నూలులోని కెవిఆర్ కాలేజ్ అసెంబ్లీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో 160 మంది విద్యార్థినులకు రూ.12.74 లక్షల స్కాలర్షిప్‌లను అందజేశారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కామర్, రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ లలేప్ప తదితరులు హాజరయ్యారు. సంస్థ తరపున ఫయిజ్ కడవన్, ఫార్సిన్ మహమ్మద్, ఎం. అభిషేక్ పాల్గొన్నారు. మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంస్థ విద్యా రంగంలో సేవలు అందిస్తూ వస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటికే 1.15 లక్షల మందికి పైగా విద్యార్థినులకు స్కాలర్షిప్‌లు అందించగా, ఈ ఏడాది 33 వేల మందికి స్కాలర్షిప్‌లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. 19 రాష్ట్రాల్లో వివిధ సి ఎస్ ఆర్ కార్యక్రమాల ద్వారా 2 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరనుంది.

## తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరణ



**శ్రీశైలం ప్రాజెక్టు, మార్చి 31, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డా. ముసుగు శ్రీనివాసరావు ను పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వ విద్యాలయానికి రిజిస్ట్రార్ ఐ/సిగా నియమిస్తూ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఇన్చార్జి ఆచార్య డి.మునిరత్నం రెడ్డి నాయుడు ఉత్తర్వులు జారి చేశారు. శ్రీనివాసరావు సోమవారం విశ్వ విద్యాలయంలో రిజిస్ట్రార్ ఐ/సిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనను రిజిస్ట్రార్‌గా నియమించినందుకు ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం వీరు శ్రీశైలంలోని చరిత్ర సాంస్కృతి పురావస్తు శాస్త్ర పీఠం ఇన్ ఛార్జి పీఠాధి పతిగా బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. విశ్వవిద్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేశారు. శ్రీనివాసరావు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఉభయ తెలుగు విశ్వవిద్యాలయాల సిబ్బంది బోధన బోధనేతర సిబ్బంది. విశ్రాంత ఆచార్యులు అభినందనలు తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మ గౌరవం నిలబడేలా ఉద్యమం



**శ్రీశైలం ప్రాజెక్టు, మార్చి 31, ప్రభాతవార్త :** మాదిగలకు వర్గీకరణతో పాటు అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని నవ్యాంధ్ర ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పరిష పోగు శ్రీనివాసరావు మాదిగ స్పష్టం చేశారు. సోమవారం నాడు నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం మాదిగలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక సులోమేన్ సెంటర్ నుంచి చాపల మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించి మాదిగ యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. చేపల మార్కెట్ వద్ద నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జెండను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి కోసం నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎల్లవేళల కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాదిగలను సమీకరించడం కోసం గుంటూరు కేంద్రంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ను స్థాపించానని తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి రాష్ట్రాల్లో ఉన్న ఏ ఉద్యమానికి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గాలి ముట్టి గురవయ్య ఉపాధ్యక్షులు ముట్లూరి ముక్కంటి, రాష్ట్ర కార్యదర్శి పాష పోగు దేవ సహాయం, శ్రీశైలం మండల సీనియర్ మాదిగ నాయకులు వేశపోగు నాగభూషణం, నారీ ఇజ్రాయెల్, దర్శనం కాశయ్య, యూత్ సభ్యులు వేశపోగు కమలాకర్ మాదిగ, ఎల్లమంటి రాజకుమార్ మాదిగ పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామికి రూ.80 వేల ఆదాయం



**బేతంచెర్ల, మార్చి 31, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ్ పుణ్యక్షేత్రం శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం నందు వివిధ హుండిల ద్వారా రూ.79,919లు ఆదాయం చేకూరినట్లు ఉప కమిషనర్, ఈవో రామాంజనేయులు మంగళవారం తెలిపారు. ఆలయ పరిధిలోని వివిధ హుండిలలో 27 రోజులుగా భక్తులు సమర్పించిన నగలు, కానుకలను లెక్కించడం జరిగింది. ఇందులో నగదుతో పాటు 340 గ్రాముల వెండి, 5 గ్రాముల బంగారం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈలెక్కింపు కార్యక్రమంలో బేతంచెర్ల పట్టణానికి బాలాజీ సేవా సమితి, డోన్ పట్టణానికి చెందిన శ్రీగణమద్దిలేటి స్వామి వాసవి సేవాసమితి, అమ్మవారిశాల సభ్యులు పాల్గొన్నారు.

## సాంప్రదాయలను మట్టి కరిపించేదే 'ఏప్రిల్ ఫూల్'..

**కోసిగి, మార్చి 31, ప్రభాతవార్త :** భారతదేశంలో పాటిస్తున్న సాంప్రదాయలను మట్టి కరిపించేందుకు నాడు ఆంగ్లేయులు చేసిన పన్నాగమే ఏప్రిల్‌ఫూల్.. ముఖ్యంగా యావత్ భారతజాతిని వెర్రోళ్లగా చిత్రీకరించేందుకు జరిగిన పన్నాగంతో పుట్టుకొచ్చిందే ఈ ఏప్రిల్ ఫూల్ పదం..1564 సంవత్సరంలో అప్పటి ఆంగ్లేయ తీర్మానంతో జనవరి 1వ తేదిని నూతన సంవత్సరంగా పరిగణించబడింది. అప్పటికీ యుగాలుగా మన జాతి ఉగాదిని కొత్త ఏడాదిగా ఆచరించుకుంటూ వచ్చింది. సమస్త భారతీయులు వెర్రిబాగులోళ్ల కావాలని ఈ పరిణామం జరిగినట్లు తెలుస్తోంది..దీన్ని ప్రశ్నించే వాళ్లని ఫూల్స్‌గా పిలవాలని సదరు ఆంగ్లనేతలు సలహా ఇవ్వడంతో ప్రతి ఆంగ్లేయుడూ ఎదురైన ప్రతి భారతీయుడ్ని ఫూల్‌గా వ్యవహరించడం మొదలుపెట్టాడు. బహుళ శుద్ధ పాడ్యమిని ఎందుకు మార్చారని అడిగేలోపే నాటి పండుగ రోజైన ఏప్రిల్ 1వ తేదిని ఫూల్స్ డే అని అధికారిక ప్రకటన చేసేశారు. అప్పట్నుంచి ఎన్నో తరాలు మారాయి.. నిజాన్ని కాలరాసి ఫూల్స్‌డే ఆచరణని మను గడలో ఉంచనే ఉంచేశారు. మనల్ని ఫూల్స్ చేసిన ఆ ప్రక్రియను మనకు తెలియకుండా మనమే కొనసాగిస్తున్నాం.. ఏప్రిల్ ఫూల్ అనిపించుకునేవాడే కాదు ఆ పదాన్ని ఆరోజు అనే ప్రతి భారతీయుడు"ఫూల్" గా పరిగణించ బడుతాడు.. ఆ దరిద్రపు ఆచారాన్ని మానేయాలి..ఏప్రిల్ ఫూల్ అనే పదంతో 1వ తేదిన ప్రతి ఒక్కరిని మనమే ఫూల్ చేస్తుంటాం..అంటే ఆ పదం పలికి మనమే సంప్రదాయాన్ని పక్కకు నెట్టి ఫూల్‌గానే మిగులుతున్నాం. అందుకే ఎవరిని ఫూల్ చేయకండి..మీరు ఫూల్ కాకండి.. సంప్రదా యాలను గౌరవిద్దాం.. సాంప్రదాయబద్ధంగా నడుద్దాం..భారతజాతి ఉన్నతికి సహకారం అందిద్దాం..

04 page 2_04 page 2.qxd 31-03-2026 PM 10:31 Page 1



# సేవాపథంలో ఎం కృష్ణాపురం మార్గదర్శులు

**– దండే రవీంద్రనాథ్‌రెడ్డి, దండే రంగశేఖర్‌రెడ్డిలను అభినందించిన మంత్రి ఫరూక్**

**నంద్యాల, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** సేవాపథంలో ఎం కృష్ణాపురం గ్రామస్థులు దండే రవీంద్రనాథ్‌రెడ్డి, దండే రంగశేఖర్‌లు మార్గదర్శులుగా గ్రామస్థులకు అండగా ఉంటూ బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు. గోస్పాడు మండలం ఎం కృష్ణాపురంకు చెందిన లేట్ దండే రంగారెడ్డి కుమారులు సామాజిక కార్యకర్తలు, పీ-4 మార్గదర్శులుగా నిలవడం అభినందనీయం అన్నారు. ఈసందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్‌లో నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న దండే



రవీంద్రనాథ్‌రెడ్డి, దండే రంగ శేఖర్‌రెడ్డిలు గ్రామంలో తాము చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈసందర ్భంగా వారి సేవలను గుర్తించిన నంద్యాల జిల్లా ఇంచార్జీ మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రామాభివృద్ధిలో వారు చూపిస్తున్న చొరవను ప్రత్యేకంగా కొనియాడారు. ఈసందర్భంగా మార్గదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టి పీ-4 కార్యక్రమం తమకేంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. గ్రామంలో నీటి కొరతను నివారించి ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీటిని అందిస్తు ప్రభుత్వ పింఛన్ అందని నిరుపేదలను గుర్తించి సొంతనిధులతో నెలకు రూ.2 వేల ఆర్ధికసాయం, పేదల కుంటుబాల్లో ఏవరైనా మరణిస్తే అంత్యక్రియలకు రూ.5 వేలు, అడపిల్ల వివాహాలకు రూ.10 వేల ఆర్ధికసాయం, ఒంటరిగా ఉంటున్న వృద్దులకు భోజనవసతులు కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఫరూక్ ప్రోత్సాహంతో గ్రామంలో ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దేడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అకాంక్షించిన పీ-4 స్ఫూర్తిని ఎం కృష్ణాపురం గ్రామంలో దండే రవీంద్రనాథ్‌రెడ్డి, దండే రంగ శేఖర్‌రెడ్డిలు నిజం చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా గుణం కలిగిన వ్యక్తులకు ప్రభుత్వం తరుపున ఎల్లప్పుడు పూర్తి సహకారం ఉంటుందన్నారు.

# కూటమి నేతల సమన్వయ కమిటీ సమావేశం

**కర్నూలు హాస్పిటల్ మార్చి 31 ప్రభాతవార్త**

కూటమి (టి.డి.పి, బి.జె.పి, జనసేన) పార్టీల నేతల సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కర్నూలులోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో జరిగింది. ఈ సమావేశానికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కూటమి బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలపై సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిపినట్లు సమాచారం. సమావేశంలో ఎమ్మెల్యేలు కె.ఇ. శ్యాం కుమార్ (పత్తికొండ),



బొగ్గుల దస్తగిరి (కోడుమూరు), బి.వి. జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు), పి.వి. పార్ధసారథి (ఆదోని) పాల్గొన్నారు. అలాగే బి.జె.పి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస, జనసేన జిల్లా అధ్యక్షుడు చింతా సురేశ్, వివిధ నియోజకవర్గాల ఇంచార్జీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మరియు కూటమి పార్టీల ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ.



**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 31,ప్రభాతవార్త :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించ పడుతుంది. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు,గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈకార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు హర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నివారణకు పకడ్బందీ చర్యలు తప్పనిసరి



**నంద్యాల, మార్చి 31,ప్రభాతవార్తప్రతినిధి :** విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందకు ముందస్తు సన్నదద్దతతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. మంగళవారము కలెక్టరేట్‌లోనివీడియో కాన్ఫరెన్సు హాల్లో 2026 సంవత్సరపు మొదటి విడత విపత్తు నిర్వహణపై నిర్వహించిన సమావేశానికి అమె అద్యక్షత వహించారు. ఈ సమవేశములో ట్రైనీ డిప్యుటి కలెక్టరు తోగట ప్రియాంకతో పాటు వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ అదిక ఉష్ణోగ్రతల కారణముగా ఏర్పడే కరువు పరిస్థితులు కూడా విపత్తులల్లో బాగమేనని చెప్పారు. విపత్తు సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడము కంటే ముందస్తు ప్రణాలిక మరియు సన్నద్దత అత్యంత కీలకమని స్పష్టము రేశారు. వర్షాబావ పరిస్థితుల్లో పంటలను ఎలా రక్షించుకోవాలో రైతులకు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని భూగర్బ జలాల లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని హర్టికల్చర్ మల్చింగ్ వంటి పద్దతులను ప్రోత్సహించలని సూచించారు. పంట నష్టము సంభవించిన వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రైతుకలు భరోసా కల్పించాలన్నారు. తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందప్తు చర్యలె తీసుకోవాలని పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్ల వద్దఎలాంటి లీకేజీలు లేకుండా పర్యవేక్షన చేయాలని అదేశించారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాల ప్రమాదము ఎక్కువగా ఉండే నేపద్యములో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోవు మూడు నెలల్లో ఉపాది హామీ పథకము ద్వారా ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే పనులు పూడికతీత వంటి పనులు పూర్తి చేయాలని సూచించారు. చెరువుల కట్టల్లో ఏర్పడిన గండ్లు ఇతర నష్టాలను తక్షణమే మరమ్మత్తు చేయాలని రోడ్డు మరియు భవనాల శాఖ పంచాయతీ రాజ్ శాఖల అవసరమైన పునరుద్దరణ పనులను వేగవంతము చేయాలని అదేశించారు. అలాగే అపద మిత్ర వాలంటర్లకు శిక్షణ అందించి విపత్తుల సమయంలో వార సేవలను సమర్ధవంతముగా వినియోగించుకోవాలని సూచించారు. విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవడము అదికారుల ముఖ్యబాద్యత అని అమె చెప్పారు. ముఖ్యంగా ఏప్రిల్, మే జూన్ పెలల్లోనే చెరువుల కట్టలను బలోపేతము చేయడమువంటి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గతంలో కొన్ని విపత్తుల సందర్బాల్లో అదికారుల స్పందన తగిన స్థాయిలో లేక పోవడము గమనించామని అవగాహణ లోపం మరియు సమన్వయబావము వల్ల సమస్యలు తలెత్తున్నాయని విమర్శించారు. జల్కనూరు ట్యాంఖ ఘటనను ఉదాహరణగా ప్రస్థావిస్తూ సమాచారము అందినా సమాయానికి స్పందించలేదని చెప్పారు.




## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన హెడ్‌కానిస్టేబుల్



**ఆళ్లగడ్డ, మార్చి 31, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఓ కేసులో స్టేషల్ బెయిల్ మంజూరు చేయడానికి హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారని కర్నూలు ఏసీబీ డిఎస్పీ సోమన్న తెలిపారు. ఒక కేసు స్టేషల్ బెయిల్ మంజూరు చేయడానికి బాధితుల వద్ద నుండి రూ.35 వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం వచ్చిందన్నారు. ఈపాటికే బాధితుడు రూ.20 వేలు ఇవ్వగా మిగిలిన రూ.15 వేల కోసం ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీని అశ్రయించాడన్నారు. ఈక్రమంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు వలపన్ని కోటేశ్వర్‌రావు రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారన్నారు. ఘనటపై కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు కొత్త అధికారి బాధ్యతల స్వీకరణ

**కర్నూలు హాస్పిటల్ మార్చి31 ప్రభాతవార్త**



కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ వై. కామేశ్వర్ ప్రసాద్ మార్చి31. తేదీన బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎంబిబిఎస్, ఎండీ (పల్మనాలజీ మెడిసిన్)లో విద్యాభ్యాసం పూర్తి చేసి వైద్య రంగంలో విశేష అనుభవం కలిగి ఉన్నారు. ఇంతకు ముందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, తాడేపల్లిగూడెంలో జాయింట్ డైరెక్టర్‌గా సేవలు అందించిన ఆయన, ప్రజా ఆరోగ్య రంగంలో సమర్థవంతమైన సేవలు అందించారు. ఈ సందర్భంగా, కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచేందుకు కృషి చేస్తానని డాక్టర్ కామేశ్వర్ ప్రసాద్ తెలిపారు.

# ప్రజల చెంతకే స్వచ్ఛమైన నీరు : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

**: సొంత నిధులతో రెండు మినరల్ ప్లాంట్స్ ఏర్పాటు ..**

**: నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఏర్పాటు హామీ ..**

**: బస్టాండ్ లోని రామాలయ పూర్వవైభవానికి కృషి ..**

**: హాస్పిటల్ లో నూతన రోడ్డు, డ్రైన్ ఏర్పాటుకు ఆదేశం**



**ఆత్మకూరు మార్చి 31 ప్రభాతవార్త :** ప్రజారోగ్యమే ధ్యేయంగా, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆత్మకూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. మంగళవారం ఆయన ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సుమారు 3లక్షల సొంత నిధులతో ప్రజల అవసరాలను గుర్తించి, తన సొంత నిధులతో ఈ వాటర్ ప్లాంట్లను ఏర్పాట్లు చేశారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు, ఆసుపత్రిలోని రోగులకు మరియు వారి సహాయకులకు ఇకపై స్వచ్ఛమైన త్రాగునీరు ఉచితంగా అందుబాటులో ఉండనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు రక్షిత త్రాగునీరు అందించడమే మా ప్రాథమిక లక్ష్యం. వెలుగోడు ఆసుపత్రిలో కూడా త్వరలోనే మరో వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తాం. నియోజకవర్గంలోని అన్ని ఆసుపత్రులు, బస్టాండ్లు వంటి రద్దీ ప్రదేశాలలో దశలవారీగా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. రామాలయ సందర్శన పురాతన వైభవానికి హామీఆత్మకూరు బస్టాండ్ ఆవరణలోని పురాతన శ్రీ రామాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఆలయ పరిస్థితిని సమీక్షించిన ఆయన, ఈ ఆలయానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని హిందూ సంఘాల ప్రతినిధులకు, భక్తులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధిపై అధికారులకు ఆదేశాలు అక్కడి నుండి నేరుగా ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆసుపత్రిలోని లోతట్టు ప్రాంతాలను వెంటనే లెవల్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మార్చురీకి వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడాన్ని గమనించిన ఆయన, కొత్త రోడ్డు మంజూరు కోసం తక్షణమే నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్.ఎం రజియా సుల్తాన, డిపో మేనేజర్ వినయ్ కుమార్, డా. రాయుడు, మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, సిఐ మహేశ్వర రెడ్డి, బిజెపి జాతీయ కార్యదర్శి మోమిన్ షబానా, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణు గోపాల్, రవీంద్ర బాబు, నాయకులు శివప్రసాద్ రెడ్డి, నాగర్, అబ్దుల్లాపురం బాషా, షాబుద్దీన్, శంకర్, మల్లికార్జున రెడ్డి రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన



**కర్నూలు అర్బన్ మార్చి 31 ప్రభాతవార్త :** దివ్యాంగుల పట్ల అధికారుల చిన్నచూపు అనే వార్తపై అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. బ్యాక్లాగ్ పోస్టుల కోసం దరఖాస్తు చేసేందుకు వచ్చిన దివ్యాంగ అభ్యర్థులు ఎదుర్కొన్న అసౌకర్యాలను గుర్తించిన అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. దరఖాస్తుదారులు సౌకర్యంగా ఉండేలా కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు మరియు అవసరమైన మౌలిక వసతులను కల్పించారు. అదేవిధంగా రద్దీని నియంత్రించేందుకు టోకెన్ విధానాన్ని అమలు చేసి, క్రమపద్ధతిలో అర్జీలు స్వీకరించేలా చర్యలు తీసుకున్నారు. దరఖాస్తు చివరి రోజు కావడంతో అభ్యర్థులు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ చర్యలతో దివ్యాంగ అభ్యర్థులు ఇబ్బందులు లేకుండా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం లభించింది. అధికారులు త్వరితగతిన స్పందించి సమస్యను పరిష్కరించడంతో అభ్యర్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు.. క్రీడలని ఆస్వాదించాలి

**: ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా రేడియం నూర్**



**ఆత్మకూరు మార్చి 31 ప్రభాతవార్త :** విద్యార్థులకు యువతకు రాష్ట్ర జాతీయ స్థాయి లో ప్రోత్సహిస్తున్న ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ కి నాలుగవసారి గౌరవాధ్యక్షులుగా ఆత్మకూరు పట్టణంలోని ప్రముఖ సామాజిక వ్యాపారవేత్త టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు రేడియం నూర్ మంగళవారం నియామకం జరగడం హర్షించదగ్గ విషయమని క్రీడాకారులు అభిమానులు స్నేహితులు స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు . స్పోర్ట్స్ క్లబ్ లో జరిగే ప్రతి కార్యక్రమానికి ముందుండి అన్ని విధాలుగా సలహాలు సూచనలు చేస్తూ క్రీడాకారులకు మనోధైర్యాన్ని నింపడంలో రేడియం నూర్ యొక్క పాత్ర ఎంతో కీలకం . క్రీడాకారులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్ని కూడా ఆస్వాదించాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి క్రీడలపరంగా జరిగే టోర్నమెంట్లలో గాని క్రీడా కార్యక్రమాల్లో గాని వెన్నంటూ ఉంటారని ప్రత్యేక కార్యక్రమంలో సురుగ్గా పాల్గొంటారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి ఒక్క యువత తమ తల్లిదండ్రుల కష్టాన్ని తలుచుకొని మేము కూడా మంచి భవిష్యత్తులో ఉండాలి బాగా చదువుకోవాలి క్రీడల్లో రాణించాలి అని క్రమశిక్షణతో మెలగాలని కోరుకునే గొప్ప వ్యక్తిత్వం రేడియం నూర్ . పట్టణంలో తరచుగా ఆర్థిక స్తోమత లేని నిరుపేద క్రీడాకారులకు పలు సేవా కార్యక్రమాలు చేసి క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందించే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటారు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్ఫిల్ మున్నా స్పోర్ట్స్ క్లబ్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాటసాని ముందడుగు



**కర్నూలు అర్బన్ మార్చి 31 ప్రభాతవార్త**

ఓర్వకల్లు మండలం పరిధిలోని పాలకొలను, హుసేనాపురం గ్రామాలకు చెందిన డి ఆర్ డి ఓ భూ నిర్వాసిత రైతులు తమకు న్యాయం జరిగిందన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కృషి వలన భూ పరిహారం అందడంతో 21 మంది రైతులు కాటసాని ను కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, ఆయన నివాసంలో కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలిపారు…ఈ సందర్భంగా రైతులకు ఎకరాకు రూ. 4.30 లక్షల చొప్పున మొత్తంగా రూ. 1 కోటి 30 లక్షలకు పైగా పరిహారం చెల్లించబడినట్లు వెల్లడించారు.కోర్టు ఉత్తర్వుల మేరకు తమకు న్యాయం జరిగిందని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాటసాని ర్నాభూపాల్ రెడ్డి పాత్ర ప్రశంసనీయమని రైతులు అభిప్రాయపడ్డారు.

# బీటెక్ విద్యార్థి మృతికి సంబంధించి ఐదుగురు అరెస్టు

**కర్నూలు అర్బన్ మార్చి 31 ప్రభాతవార్త :** పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ధర్మపేటకు చెందిన దయగల జాన్ వెస్లీ మంగళవారం రాత్రి మృతి చెందిన సంఘటనకు సంబంధించికర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 77/2026 యు/ఎస్ 105 ఆర్/డబ్ల్యూ 3(5) బి.ఎన్.ఎస్, ఎస్ ఇ సి 3(1)(ఆర్), 3(2)(వి) ఎస్సీ ఎస్టీ, పి ఓ ఏ ఆక్ట్ కేసులో నిందితులురాఘవేంద్ర తండ్రి పేరు రమేష్ వయసు 20 బీటెక్ రెండవ సంవత్సరం విద్యార్థి పుల్లయ్య కాలేజ్ ముజఫర్ నగర్, సందీప్ తండ్రి పేరు సుధీర్ వయసు 19 మురహరి నగర్ బీటెక్ విద్యార్థి, కురువ జితేంద్ర తండ్రి పేరు కురువ ఎల్లయ్య వయసు 22, బీటెక్ నాలుగో సంవత్సరం



విద్యార్థి, గురు రాఘవేంద్ర నగర్, ఉప్పరి వర్ధన్ తండ్రి పేరు ఉప్పరి శివశంకర్ వయసు19, రాజీవ్ నగర్ కర్నూల్, బాల శివ డిగ్రీ కాలేజ్ విద్యార్థి కురువ శశిధర్ తండ్రి పేరు కురువ బాలయ్య వయసు 22, దాల్మిల్ వెనుకవైపు డిగ్రీ విద్యార్థిలను ఈరోజు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఉపేంద్ర బాబు అరెస్టు చేసి వారిని రిమాండ్కు తరలిస్తున్నట్లు పోలీసు వారు ఒక ప్రకటనలో తెలిపారు

## బేతంచెర్లలో ఛోరి

**బేతంచెర్ల, మార్చి 31, ప్రభాతవార్త:** పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో నివాసం ఉంటున్న మద్దాల ప్రమీల మెడలో బంగారు చైన్ గుర్తు తెలియని దుండగులు మంగళవారం మధ్యాహ్నం లాక్కెలి ్లపోయారు. బాధితురాలు వృద్దురాలు కావడంలో కాపుకాచిన దుండగులు ఏకంగా ఇంట్లోకి వెళ్లి వృద్దరాలి మెడలోని బంగారు చైన్ లాక్కోని ఆమె బెడ్‌రూంలోకి నెట్టివేసి ఊడాయించినట్లు తెలిసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అడవులకు నిప్పు పెట్టొద్దు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన




**బనగానపల్లె, మార్చి 31 ప్రభాతవార్త:** మండలంలోని జోలాపురం గ్రామంలో అడవుల సంపద మరియు వన్యప్రాణుల రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని అటవీ శాఖ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా అటవీ అధికారి నాగ మనేశ్వరి సూచన మేరకు బనగానపల్లె ఫారెస్ట్ ఆఫీసర్ మక్బూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మక్బూల్ మాట్లాడుతూ, అడవులకు నిప్పు పెట్టడం వలన వృక్ష సంపద నష్టం, అగ్నిప్రమాదాలు మరియు వన్యప్రాణులకు తీవ్రమైన హాని కలగవచ్చని, అడవులు నశిస్తే వర్షపాతం తగ్గడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. కళాకారుల ప్రదర్శనల ద్వారా అడవిలో నిప్పు పెట్టడం వల్ల వచ్చే సమస్యలు, వన్యప్రాణుల హాని గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఎవరైనా అడవికి నిప్పు పెట్టినట్లయితే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మక్బుల్ చెప్పారు, అడవి సంపద మనకు జీవనాధారం, వాటిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. వన్యప్రాణుల సంరక్షణ సమాజం ప్రధాన బాధ్యతగా ఉండాలి. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు షేక్షావలి (గులే అలియాబాద్), రాముడు (ఎర్రగుడి), జయమ్మ (అవుకు ఇన్‌చార్జ్), ఇతర సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.